నేడు నాగోబాకు మహాపూజ

- 15 వరకు కేస్లాపూర్‌లో మహాజాతర
- 12న గిరిజన ప్రజా దర్బార్

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 8: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్‌లో నాగోబా మహాజాతరకు సర్వం సిద్ధమైంది. ఏటా పుష్యమాసంలో వచ్చే అమావాస్య రోజు అర్ధరాత్రి నాగోబాకు మెస్రం వంశీయులు మహాపూజ నిర్వహించడంతో జాతర ప్రారంభమవుతుంది. నాగోబాకు శుక్రవారం అర్ధరాత్రి మెస్రం వంశీయులు మహాపూజ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. దేవాదాయశాఖతోపాటు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కలమడుగుకు దాదాపు 220 కిలో మీటర్లు మెస్రం వంశీయులు కాలినడకన వెళ్లారు. గోదావరి వద్ద గల హస్తలమడుగు వద్ద పంచలింగాలకు పూజ చేసి పవిత్ర జలాన్ని తీసుకొచ్చారు. ఈ పవిత్ర జలంతో శుక్రవారం అర్ధరాత్రి నాగోబాకు అభిషేకంతో ప్రారంభమయ్యే మహా జాతర 15వ తేదీ వరకు కొనసాగనున్నది. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, కర్ణాటక, మధ్యప్రదేశ్, బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. విదేశాల నుంచి పర్యాటకులు, సందర్శకులు వచ్చి నాగోబాను దర్శించుకుని పూజలు చేస్తారు. జాతరలో భాగంగా 12న ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు.

దళితబంధు లబ్ధిదారుల అర్ధనగ్న ప్రదర్శన

రెండో విడత నిధులు విడుదల చేయాలని డిమాండ్

నల్లగొండలో అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న లబ్ధిదారులు

నల్లగొండ ప్రతినిధి, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ): దళితబంధు పథకాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ లబ్ధిదారులు నల్లగొండ క్లాక్‌టవర్ సెంటర్‌లో గురువారం అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. దళితబంధును అమలు చేసి తమను ఆదుకోవాలని రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్నికలకు ముందు నల్లగొండ నియోజకవర్గంలో 1,055 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్టు పేర్కొన్నారు. నిధులను సంబంధిత శాఖకు విడుదల చేశారని, ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారడంతో.. దళితబంధు లబ్ధిదారుల గురించి కొత్త ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారులంతా దళితబంధు సాధన సమితిగా ఏర్పడి ఆందోళనకు దిగారు. ఇప్పటికే పలుమార్లు కలెక్టరేట్ ఎదుట ధర్నాలు, నిరహార దీక్షలు చేపట్టారు. ప్రభుత్వం మౌనం వీడకపోవడంతో తాజాగా క్లాక్‌టవర్ సెంటర్‌లో అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా రైతుబంధు సాధన సమితి అధ్యక్షుడు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ.. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగానే జరిగిందని, తమ కోసం విడుదల చేసిన నిధులను ఫ్రీజ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఏర్పడిన తర్వాత కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను ఎలాగైతే కొనసాగిస్తున్నారో దళితబంధు పథకాన్ని కూడా అలాగే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి నాయకులు బడుపుల శంకర్, అద్దంకి రవీందర్, గాదె నరసింహ, కట్టెల శివకుమార్, మామిడి రమేశ్, పోతెపాక నవీన్, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో వృద్ధురాలి మృతి

మాచారెడ్డి, ఫిబ్రవరి 8: వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన ఓ వృద్ధురాలు ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం లచ్చాపేట గ్రామంలో చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన ముస్తాబాద్ రామవ్వ (75) బుధవారం రాత్రి తన ఇంటి ముందు కూర్చొని ఉన్నది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేరు. అయితే ఒక్కసారిగా ఆమెపైకి దూసుకొచ్చిన వీధికుక్కల గుంపు దాడి చేసింది. గమనించిన స్థానికులు కుక్కలను తరిమికొట్టారు. తీవ్రంగా గాయపడిన రామవ్వను తొలుత కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్‌కు తీసుకెళ్తుండగా పరిస్థితి విషమించి ఆమె మార్గమధ్యంలో మృతి చెందింది.

జనగామ జిల్లాలో బాలుడికి తీవ్ర గాయాలు

నర్మెట, ఫిబ్రవరి 8: జనగామ జిల్లా నర్మెట మండలం మల్కపేటలో గురువారం వీధి కుక్కలు దాడి చేయడంతో బానోత్ బిజన్ అనే బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఇంటి ముందు ఆడుకుంటుండగా వీధి కుక్కలు దాడి చేయడంతో ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి.

నాలుగు నెలల శిశువు అపహరణ

మహబూబ్‌నగర్ ప్రభుత్వ దవాఖానలో ఘటన

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, ఫిబ్రవరి 8: మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలం కందూరుకు చెందిన ఆంజనేయులు, అంజమ్మ దంపతులకు పుట్టుకతోనే అంగవైకల్యం కలిగిన ఆడబిడ్డ జన్మించింది. వైద్యం కోసం వారు మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానకు తీసుకొచ్చారు. వారు నిద్రలో ఉండగా.. గురువారం తెల్లవారుజామున ఓ జంట శిశువును అపహరించుకుపోయింది.

కోత కాదు.. పవర్ ట్రిప్ అయ్యింది

హరీశ్ సభలో కరెంట్ కోతలపై ట్రాన్స్‌కో వివరణ

జనగామ, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ): జనగామ మండలం పసరుమడ్లలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రసంగిస్తున్న సమయంలో కరెంట్ కోత విధించలేదని, ఆ సమయంలో సరఫరాలో కొంత అంతరాయం ఏర్పడిందని ట్రాన్స్‌కో అధికారులు స్పష్టం చేశారు. 'మార్పు మొదలైంది' అనే శీర్షికన గురువారం 'నమస్తే తెలంగాణ'లో ప్రధాన సంచికలో ప్రచురితమైన కథనానికి ట్రాన్స్‌కో అధికారులు వివరణ ఇచ్చారు. పసరుమడ్ల 11కేవీ 24 గంటల ఫీడర్‌లో హెచ్‌టీ ఎస్సీనం.జేజీఎన్ నుంచి 1265 కేవీఏ అదనపు లోడ్‌ను విడుదల చేసేందుకు ఈనెల 7న మధ్యాహ్నం 2.20 గంటల నుంచి 2.25 గంటల వరకు ఎల్‌సీ తీసుకోవడం వల్ల తొలుత 5 నిమిషాలపాటు, అభ్యుదయ ఆగ్రో ఇండస్ట్రీస్ ఫ్యూజ్‌లు ఊడిపోవడంతో తలెత్తిన సాంకేతిక సమస్యతో తిరిగి మధ్యాహ్నం 3.20 నుంచి 3.25 గంటల మధ్య సరఫరాలో అంతరాయం కలిగిందని జనగామ ట్రాన్స్‌కో డీఈ (ఆపరేన్) ఎం లక్ష్మీనారాయణరెడ్డి గురువారం ఒక ప్రకటనలో వివరణ ఇచ్చారు.

ఉన్మాది ఘాతుకం

- ప్రేమను నిరాకరించిందని కత్తితో దాడి
- ఖానాపూర్ నడిబొడ్డున దారుణ హత్య
- ఘటనా స్థలంలోనే యువతి మృతి
- గాయపడ్డ యువతి వదిన, అల్లుడు

అలేఖ్య (ఫైల్)

ఖానాపూర్ టౌన్, ఫిబ్రవరి 8: ప్రేమ పేరిట ఓ యువకుడు యువతిని ఐదేండ్లుగా వేధిస్తున్నాడు. తనకు దక్కనిది మరొకరికి దక్కకూడదన్న ఉద్దేశంతో.. కత్తితో పొడిచి దారుణంగా హతమార్చాడు. ఈ ఘటన నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో గురువారం చోటుచేసుకున్నది. ఖానాపూర్‌లోని అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన జూకింది శ్రీకాంత్.. షేట్పెల్లి అలేఖ్య(22) స్థానిక ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. శ్రీకాంత్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ప్రిపేర్ కాగా క్వాలిఫై కాలేదు. అలేఖ్య టైలరింగ్ కోచింగ్ తీసుకుంటున్నది. శ్రీకాంత్ ఐదేండ్లుగా ప్రేమ పేరిట వేధిస్తున్నాడు. యువతి విషయాన్ని పెద్దలకు చెప్పడంతో పెద్ద మనుషుల సమక్షంలో అతడిని మందలించారు. అలేఖ్యకు ఇటీవలే నిశ్చితార్థం అయింది. విషయం తెలుసుకున్న శ్రీకాంత్.. వరుడికి సమాచారం ఇచ్చి ఆ పెండ్లిని చెడగొట్టాడు. తనకు దక్కని అలేఖ్య మరెవరికీ దక్కకూడదని, అందుకు యువతిని కడతేర్చాలని పక్కా ప్లాన్ వేసుకున్నాడు. గురువారం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్య అలేఖ్య, ఆమె వదిన జయశీల, జయశీల కుమారుడు కలిసి ఖానాపూర్‌లోని టైలరింగ్‌కు వెళ్లి నడుచుకుంటూ వస్తుండటాన్ని గమనించాడు. ఇదే అదునుగా భావించి శివాజీనగర్ రోడ్డు వద్ద అలేఖ్యపై కత్తితో దాడి చేశాడు. ఛాతీ, వెన్ను, పొట్ట భాగంలో నరకడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. అడ్డుకోబోయిన ఆమె వదిన జయశీల చేతికి తీవ్ర గాయాలయ్యాయి. జయశీల కుమారుడు రియాన్స్ తలకూ గాయమైంది. విషయం తెలుసుకున్న నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి, సీఐ మోహన్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పరారీలో ఉన్న శ్రీకాంత్ కోసం గాలిస్తున్నారు.

బెల్లంపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం

కన్నాల హైవేపై బైక్‌ను ఢీకొట్టిన లారీ • భార్యాభర్తలు, కుమారుడి మృతి

బెల్లంపల్లిరూరల్, ఫిబ్రవరి 8: బంధువుల ఇంట్లో నిర్వహించిన సమ్మక్క మొక్కులకు హాజరై తిరిగి వస్తుండగా లారీ ఢీకొని భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. కుమారుడి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన గురువారం సాయంత్రం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జరిగింది. భీమిని మండలం వెంకటాపూర్‌కు భార్యాభర్తలు కోట తిరుపతి(40), కోట తిరుమల (36) కుమారుడు కోట అంజి(16)తో కలిసి గురువారం ఉదయం బైక్‌పై తాండూర్ మండలం బోయపల్లిలో తమ బంధువుల ఇంటికి వెళ్లారు. అక్కడ సమ్మక్క-సారక్క మొక్కుల్లో పాల్గొన్నారు. సాయంత్రం తిరుగు ప్రయాణంలో హైవే రహదారిపై వస్తుండగా లారీ వెనుక నుంచి వారి బైక్‌ను ఢీకొట్టింది. భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడ్డ అంజిని మంచిర్యాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. బెల్లంపల్లి ఏసీపీ సదయ్య, బెల్లంపల్లి వన్‌టౌన్, బెల్లంపల్లి రూరల్ సీఐలు, ఎస్సైలు ఘటనా స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు చంద్రన్న మృతి

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 8: ఛత్తీస్‌గఢ్ ఏజెన్సీలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య గురువారం జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు నేత మృతిచెందాడు. దంతేవాడ-సుక్మా జిల్లా సరిహద్దు గోండ్‌పల్లి, పర్లగట్ట, బాదేపల్లి మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు చంద్రన్న అలియాస్ సత్యం మరణించాడు. ఈయనపై రూ.8 లక్షల రివార్డు ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

నేడు, రేపు కరీంనగర్‌లో మెగా ప్రాపర్టీ షో

నమస్తేతెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో ..

కరీంనగర్ కార్పొరేషన్, ఫిబ్రవరి 8 : 'నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే' ఆధ్వర్యంలో శుక్ర,శనివారాల్లో కరీంనగర్ వేదికగా మెగా ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట ఉన్న రెవెన్యూ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఈ ఎక్స్‌పోను శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభించి, శనివారం రాత్రి ముగించనున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ షోలో రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన ప్రముఖ సంస్థలు, అలాగే రుణ సౌకర్యం కల్పించే పలు బ్యాంకులు పాల్గొననుండగా, ప్రజలందరికీ ఉచిత ప్రవేశం కల్పిస్తున్నారు. ఇల్లు కొనాలనుకునే ప్రతి ఒక్కరికీ ఈ వేదిక ఒక వరంగా మారనున్నది.

దక్షిణ మధ్య రైల్వే

ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

నం: C/C/Catg./OMUs/A1,A,B,C/1/2024 తేది: 08.02.2024

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వేవారు ఇ-టెండరింగ్ పోర్టల్ అనగా www.ireps.gov.in ద్వారా కేటరింగ్ స్టాల్స్ అందజేయుట కొరకు ఇ-టెండర్లు కోరుతున్నారు. తదనుగుణంగా, సికింద్రాబాద్ డివిజన్ A1, A, B, C కేటగిరీ స్టేషన్ల వద్ద 33 కేటరింగ్ స్టాల్స్ అందజేయుట కొరకు టెండర్లు జారీచేసింది మరియు అవి https://www.ireps.gov.in/ వెబ్‌సైట్‌లో ప్రకటించబడినవి.

కేటగిరీ: కేటరింగ్ **టెండరు నం:** SCCATG0012024 to SCCATG0332024 **వివరణ:** సికింద్రాబాద్ డివిజన్‌లో A1,A,B,C కేటగిరీ రైల్వే స్టేషన్ల వద్ద 33 కేటరింగ్ స్టాల్స్ (టీ స్టాల్స్ మరియు ఫ్రూట్ జ్యూస్ స్టాల్స్) అందజేయుట కొరకు ఇ-టెండర్లు కోరబడుతున్నవి. వివరాల కొరకు వెబ్‌సైట్: www.ireps.gov.in చూడగలరు. **బిడ్ల దాఖలు కొరకు చివరి తేది:** 16.02.2024న 15.00 గం. వరకు

ఆసక్తిగల పార్టీలు మరియు కాంట్రాక్టర్లు దీనిని గమనించవలెను మరియు ఇ-టెండరు ప్రకటన గురించి సవివరమైన సమాచారం కొరకు పైన తెలిపిన ప్రకారం వెబ్‌సైట్ చూడగలరు. విచారణలు/ స్పష్టీకరణలు కొరకు దిగువ సంతకందారు కార్యాలయాన్ని సంప్రదించగలరు.

AD146 సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్

ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్ శేఖర్ అరెస్ట్

- ముగ్గురు జీళ్ల చెర్వు ఆలయ సభ్యులు కూడా..

కూసుమంచి, ఫిబ్రవరి 8: ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్‌తోపాటు మరో ముగ్గురు ఆలయ పాలక మండలి సభ్యులను బుధవారం అర్ధరాత్రి పోలీసులు అరెస్ట్ చేశారు. కూసుమంచి మండలం గోపాలరావుపేటకు చెందిన డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ కొనేండ్ల క్రితం కూసుమంచి మండలం జీళ్లచెర్వు నీతారామచంద్ర స్వామి ఆలయ పరిధిలోని గుట్టలు, కుంటల్లో అక్రమంగా మట్టిని తవ్వించి సొమ్ము చేసుకున్నారని, ఆయనతోపాటు ఆలయ పాలక మండలి చైర్మన్ చెన్నా వెంకన్న, సభ్యులు కొండా వెంకన్న, చింతలపాటి రామకృష్ణకూ ప్రమేయం ఉన్నదని దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సులోచన బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కూసుమంచి పోలీసులు బుధవారం అర్ధరాత్రి వారిని అరెస్ట్ చేసి ఖమ్మం కోర్టులో హాజరుపరచగా 14 రోజులపాటు రిమాండ్ విధించారు. వారి అరెస్ట్‌ను నిరసిస్తూ ఎమ్మెల్సీ తాతా మధు, పార్టీ నాయకులతో ధర్నా చేశారు.

'మంచం పట్టిన సాంబయ్యపల్లి'లో వైద్యశిబిరం

గ్రామస్థులకు రక్త పరీక్షలు నిర్వహించి మందుల అందజేత

గూడూరు, ఫిబ్రవరి8: 'మంచం పట్టిన సాంబయ్యపల్లి' శీర్షికన గురువారం నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి వైద్యులు స్పందించారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సాంబయ్యపల్లిలో వైద్యాధికారులు వైద్య శిబిరం నిర్వహించారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. అయోధ్యపురం పీహెచ్‌సీ వైద్యురాలు యమున సిబ్బందితో కలిసి 62 మందిని పరీక్షించారు. వీరిలో 26 మందికి రక్త నమూనాలు సేకరించి టీహబ్ ల్యాబ్‌కు పంపించారు. ముగ్గురిని జ్వరపీడితులుగా గుర్తించారు. మధ్యాహ్నం డీఎం అండ్‌హెచ్‌వో డాక్టర్ అంబరీష హెల్త్ క్యాంపును సందర్శించి కొంతమందిని పరీక్షించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆశ వర్కర్లు, సిబ్బందితో కలిసి గ్రామంలో ఇంటింటికీ తిరిగి పరిసరాల పరిశుభ్రత, తాగునీటి గురించి వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ దేవేందర్, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, హెచ్‌ఈవో రాజు, సూపర్‌వైజర్ గణేశ్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సాంబయ్యపల్లిలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ అంబరీష

అధికారిక లిక్విడేటర్ కార్యాలయం

1వ అంతస్తు, "కార్పొరేట్ భవన్", బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068

గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో: అమరావతి వద్ద (ప్రారంభ అధికారపరిధి)

కంపెనీల చట్టం, 1956 విషయంలో

M/s. శ్రీ పూజిత చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో (లిక్విడేషన్‌లో కలదు)

కంపెనీ పిటీషన్ నం. 28/2010

ఇ-వేలం ద్వారా అస్సెట్స్/ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటన

గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం, అమరావతి వద్ద తేది: 23-09-2023 ఉత్తర్వు (లు) ప్రకారం **M/s. శ్రీ పూజిత చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్** (లిక్విడేషన్‌లో కలదు) యొక్క దిగువ అస్సెట్స్/ఆస్తులు దిగువ విధంగా **ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదిక** ఇ-వేలం ద్వారా వేలం వేయబడుతున్నవి/ విక్రయించబడుతున్నవి.

ఆస్తుల వివరణ	కనీస ప్రభుత్వ ధర (MUP)/ రిజర్వు ధర (రూ.లో)	బయానా (రూ.)	ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం	ఇ-వేలం తేది మరియు సమయం	బిడ్ పెంపుదల విలువ (రూ.)
ఆంధ్రప్రదేశ్, NTR జిల్లా, విజయవాడ, గవర్నర్‌పేట్, ప్రకాశం రోడ్, అమ్మన ఎస్టేట్స్, డోర్ నం. 29-36-37, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్ వద్దగల 1923 చ.అడుగుల (కామన్ ఏరియా కలుపుకుని) విస్తీర్ణంగల ఫ్లాట్ (RCC రూఫ్డ్ కమర్షియల్ బ్లాక్ డబుల్ షట్టర్), ఫర్నిచర్, విండో/ స్ప్లిట్ A/C, సేఫ్టీ లాకర్, కంప్యూటర్, ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ & ఆఫీస్ ఎక్విప్‌మెంట్ మొదలగువాటితో సహా	1,32,58,000/- (ఒక కోటి ముప్పై రెండు లక్షల యాభై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)	13,26,000/- (పదమూడు లక్షల ఇరవై ఆరువేల రూపాయలు మాత్రమే)	తేది: 05-03-2024 నుండి 06-03-2024 వరకు. సమయం: ఉ. 11.00గం. నుండి సా. 5.00గం. వరకు.	తేది: 15-03-2024 సమయం: మ. 12.30 గం. నుండి మ. 2.30 గం.వరకు	1,00,000/- (ఒక లక్ష రూపాయలు మాత్రమే)

ఆసక్తిగల పార్టీలు పైన తెలిపిన సదరు తేదీన ఉ. 11.00 గం. నుండి సా. 5.00 గం. మధ్య పై సదరు ఆస్తి తనిఖీ చేసుకోవల్సిందిగా కోరబడుతున్నారు. బయానా డిపాజిట్‌కు ఎటువంటి వడ్డీ చెల్లింబడదు మరియు పై అస్సెట్స్/ ఆస్తుల అమ్మకం గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం ఎట్ అమరావతి వద్ద నిర్ధారణకు లోబడి ఉంటుంది.

ఇ-వేలం ఆన్‌లైన్‌లో నిర్వహించబడుతుంది మరియు టెండరుదారులు **13-03-2024న మ. 3.30గం.లోగా** వెబ్‌సైట్: **https://ol.auctiontiger.net** ద్వారా తమ ఆన్‌లైన్ ఆఫర్ దాఖలు చేయాలి.

బిడ్‌లో పాల్గొనుట కొరకు పాల్గొనువారు **12-03-2024న లేదా ఆలోగా సా. 4.00 గం.వరకు** రూ. 2,000/- చెల్లించాలి మరియు అది వాపసు చేయబడదు మరియు సర్దుబాటు చేయబడదు.

టెండరుదారులు పంజాబ్ నేషనల్ బ్యాంక్, ట్రూప్ బజార్, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్, IFSC కోడ్: **PUNB0020700**లో నిర్వహించబడే EMD అకౌంట్ కరెంట్ అకౌంట్ **No.0207002100146966** ఖాతాలో NEFT/RTGS విధానం ద్వారా లేదా ది అఫీషియల్ లిక్విడేటర్ పేరున హైదరాబాద్ వద్ద చెల్లింపబడేలా తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా **12-03-2024న లేదా ఆలోగా సా. 4.00గం.వరకు** పైన తెలిపిన ఇ-వేలంలో పాల్గొను రుసుము మరియు బయానా మొత్తం డిపాజిట్ చేయాలి.

ఇ-వేలం వెబ్‌సైట్ **https://ol.auctiontiger.net** ద్వారా ఇ-వేలం అమ్మకం పూర్తి అయ్యేముందు చివరి నిమిషంలో బిడ్ వేయబడితే ప్రతిసారీ 10 నిమిషాల ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్‌తో **15-03-2024న మ. 12.30 గం. నుండి మ. 2.30గం.** మధ్య నిర్వహించబడుతుంది.

సబ్జెక్ట్ కంపెనీ (లిక్విడేషన్‌లో కలదు) విషయంలో ఆసక్తి కలిగిన సెక్యూర్డ్ క్రెడిటార్స్/ అన్‌సెక్యూర్డ్ & ప్రిఫరెన్షియల్ క్రెడిటార్స్/కంట్రిబ్యూటర్స్/ కేంద్ర & రాష్ట్ర ప్రభుత్వ అథారిటీలు/సంస్థలకు నోటీసుగా ఈ అమ్మకం ప్రకటనను పరిగణించవలెను.

ఇ-వేలం గురించి వివరాలు/ సహాయం/విధానం/ఆన్‌లైన్ శిక్షణ కొరకు కాగోరు బిడ్డర్లు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్) కస్టమర్ కేర్ నంబర్‌పై సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవచ్చును. **శ్రీ ప్రవీణ్ తేపర్, మొబైల్ నం. +91 9722778828.** అధికారిక లిక్విడేటర్ ఇంటర్నెట్ కనెక్టివిటీ సమస్య, నెట్‌వర్క్ సమస్య, సిస్టమ్ క్రాష్ డౌన్, విద్యుత్ వైఫల్యం మరియు అటువంటి ఇతర కారణాలకు బాధ్యత వహించరు. పై నియమ నిబంధనలను ఏ సమయంలోనైనా గౌరవనీయ ఉన్నత న్యాయస్థానం/ అధికారిక లిక్విడేటర్ ద్వారా సడలించవచ్చును/ రద్దు చేయవచ్చును/తదుపరిగా పేర్కొనవచ్చును.

తేది: 06-02-2024 సం/- (U.K.సాహు, ICLS)
ప్రదేశం: హైదరాబాద్ అధికారిక లిక్విడేటర్, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్
ఫోన్: 040-29803086, 29803186 ఉన్నత న్యాయస్థానం, హైదరాబాద్

ఫేక్ సర్టిఫికెట్‌తో ఉద్యోగంలోకి

- రిటైర్‌మెంట్ సమయంలో వెలుగులోకి

వినాయకనగర్, ఫిబ్రవరి 8: నకిలీ కుల ధ్రువీకరణ పత్రంతో ఓ వ్యక్తి జాబ్‌లో చేరాడు. 40 ఏండ్లు దర్జాగా ఉద్యోగంలో కొనసాగాడు. తీరా.. ఉద్యోగ విరమణ సమయంలో ఆయన ఫేక్ భాగోతం గురువారం వెలుగుచూసింది. నిజామాబాద్ జిల్లా బోర్గం(పీ)కి చెందిన ఎం చంద్రశేఖర్ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. అయితే.. 1983లో తాను ఎస్సీ సామాజిక వర్గానికి చెందినట్టు నకిలీ సర్టిఫికెట్ సృష్టించి ఎస్సీ కోటాలో ఆర్టీసీలో ఉద్యోగం పొందాడు. కండక్టర్ జాబ్‌లో చేరి.. 40 ఏండ్ల సర్వీసులో ప్రమోషన్లు పొందుతూ అసిస్టెంట్ డిపో క్లర్క్ (ఏడీసీ) స్థాయికి ఎదిగాడు. ఇటీవలే ఉద్యోగ విరమణ పొందిన చంద్రశేఖర్.. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కోసం సమర్పించిన కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ నకిలీదని తేలింది.

గురుకులంలో ఇద్దరి మధ్య గొడవ

- ఓ విద్యార్థి మృతి

సారంగాపూర్, ఫిబ్రవరి 8: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం చించోలి(బీ) నేషనల్ హైవే సమీపంలోని మైనార్టీ గురుకులంలో గురువారం రాత్రి ఇద్దరు విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు మృతి చెందారు. మైనార్టీ గురుకులంలో ఇచ్చోడకు చెందిన అర్బాస్ (16), నిర్మల్ పట్టణం గాజుల్‌పేట్‌కు చెందిన మహ్మద్ అపాన్ పదోతరగతి చదువుతున్నారు. గురువారం రాత్రి భోజన సమయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఇద్దరు కొట్టుకోవడంతో అర్బాస్‌కు తీవ్రగాయాలయ్యాయి. నిర్మల్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు.

నేడే బ్రహ్మాండమైన విడుదల

సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (150/-,110/-,50/-) 11.00,2.00,6.00,9.00 ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

(టికెట్ ధర : 225/- 150/-, 50/-) తారకరామ 70 ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

(టికెట్ ధర : 150/- 100/-) అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00

(టికెట్ ధర : 175/- 110/-, 50/-) ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30PM

(టికెట్ ధర : 150/- 110/-, 50/-) శ్రీలక్ష్మీ - కర్మన్‌ఘాట్ 11.15,6.15PM

(టికెట్ ధర : 150/- 110/-, 50/-) మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

(టికెట్ ధర : 350/-295/-) ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 9.30,10.10,12.45,3.55,7.05,10.15

(టికెట్ ధర : 350/-295/-) ఎఎఎ సినిమాస్ - అమీర్‌పేట్ 10.15,1.20,4.30,7.35,10.40

(టికెట్ ధర : 200/-) ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 8.00,9.00,11.00,12.00,2.00,5.00,5.20,8.00,11.00

(టికెట్ రేట్స్ 200/-.300/-) ప్రైమ్ షో - గచ్చిబౌలి 10.05,1.25,4.05,7.40,11.00

(టికెట్ రేట్స్ 200/-.300/-) ఎఎఎ సినిమాస్ - హైటెక్ సిటీ 10.00,1.10,4.30,7.50,11.00

(టికెట్ రేట్స్ 200/-.300/-) ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.05,1.25,4.10,7.40,11.00

(టికెట్ రేట్స్ 200/-.300/-) ఎస్ఎఫ్ ఎ/సి - మల్లాపూర్ 10.05,1.25,4.05,7.40,11.00

(టికెట్ రేట్స్ 200/-.300/-) లులు మాల్ ఎ/సి- కూకట్‌పల్లి 9.45,1.05,4.25,7.45,11.05

(టికెట్ రేట్స్ 200/-.300/-) మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.10,4.25,7.45,11.00

(టికెట్ రేట్స్ 200/-.300/-) డి.ఎస్.ఎల్ ఎ